క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సామేల్



సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన అడ్డగూడూరు, మద్దిరాల, నాగారం మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు.

కొనసాగుతున్న దీక్ష

రామన్నపేట : మండలంలోని మునిపంపుల -లక్ష్మాపురం గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మించాలని కోరుతూ సీపీఎం మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం కొనసాగింది. దీక్షకు వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య మాట్లాడుతూ రోడ్డు అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, తొల్పునూరి శ్రీనివాస్, జోగుల శ్రీనివాస్, ఎండీ మైనొద్దిన్, గునుగుంట్ల సత్యనారాయణ, ఉండ్రాతి నర్సింహ, జితేందర్, చంద్రశేఖర్, యాదగిరి, రమేష్, బాషయ్య, శివ, నరేష్, పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ ఆగమన్ కార్యక్రమం

భువనగిరి : భువనగిరి పట్టణంలోని హన్మాన్‌వాడ్‌లో హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గణేష్ ఆగమన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధుడి విగ్రహాన్ని ఊరేగింపుగా మండపం వద్దకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నరాల శ్రీనివాస్ యాదవ్,గీస్ ఆనంద్, ఎల్మినేటి మహేందర్‌రెడ్డి,నాని, అనిల్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని చందన స్కూల్ వద్ద మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గణపతి విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పోలోజు శ్రీలత, సభ్యులుగా పద్మజ, ఉషారాణి, అరుణ, సరిత, ఝాన్సీ, ప్రశాంతి, రజని, రాజశ్రీ, నవ్య, రమణ, రమ్య, సంధ్య, ఈశ్వరి ఎన్నికయ్యారు.

అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ లభ్యం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని తుప్రాన్‌పేట గ్రామ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీని పోలీసులు కనిపెట్టారు. విద్యార్థినిని గురుకుల పాఠశాల నుంచి చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన దొడ్డి ఈశ్వర్ తీసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. సదరు యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

నగదు ప్రోత్సాహకం అందజేత

రాజాపేట: ఆలేరు, రాజాపే మండలంలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే తొమ్మిది మంది నిరుపేద విద్యార్థులకు జీఎంఎస్ ట్రస్టు నిర్వాహకుడు ఎండీ గౌస్ ఆధ్వర్యంలో ఆదివారం నగదు ప్రోత్సహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఎండీఓ బల్ల దామోదర్, శ్రీ సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, అధ్యాపకులు గుర్రం పాండు, పూర్వ విద్యార్థులు రేగు సిద్దులు, స్వరణ్‌పాల్ సింగ్, మంచాల శైలజ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం

అడ్డగూడూరు :మండంల కేంద్రంలో ఆదివారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మధురమ్మ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించారు. సన్మానం పొందిన వారిలో అంగన్‌వాడీ టీచర్లు ఉపేంద్రమ్మ, పుష్పమ్మ, మురళమ్మ, నిర్మల , అంజమ్మలతో పాటు ఆయాలు అంజమ్మ, లింగమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి లక్ష్మణ్, భూపాల్ రెడ్డిలు ఇటీవల మృతి చెందారు. కాగా వారితో పాటు చదువుకున్న 1994 –95బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు రూ. 35వేలు, భూపాల్ రెడ్డి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సుక్క ముత్యాలు, పరమేష్, నర్సింహా చారి, రమేష్, అశోక్, పదిగం మహిపాల్, చిరంజీవి, సురేష్, రవి కుమార్ పాల్గొన్నారు.

కూలిన పెంకుటిల్లు

ఆలేరురూరల్ : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన కొరుటూరి సత్తమ్మ పెంకటిల్లు కూలింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది. ఇల్లు కూలడంతో ఇంట్లోని టీవీ, ఇతర సామగ్రి ధ్వంసమైనట్లు యజమాని సత్తమ్మ వెల్లడించారు. సమారు రూ.లక్ష వరకు ఆస్తినష్టం జరిగిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

విద్యార్థులు ఎక్కువ.. వసతులు తక్కువ

- జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో సమస్యల తిష్ట
- 606మంది విద్యార్థులకు ఒకే డైనింగ్ హాల్
- విద్యార్థుల సంఖ్యకు సరిపడా లేని తరగతి గదులు
- తరగతి గదులే డార్మెటరీ హాళ్లు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



ఇరుకు గదిలో కింద కూర్చొనే విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు



దగ్గర దగ్గరగా ఉన్న బెడ్‌లు

రామన్నపేట : పేద విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో సమస్యలు తిష్ట వేశాయి. మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఇరుకు గదులు..అరకొర వసతుల నడుమ విద్యార్థుల చదువులు కొనసాగిస్తున్నారు. పాఠశాలలో 280 మంది విద్యార్థులకు సరిపడా వసతులతో కూడిన తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్‌హాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం పాఠశాల, కళాశాలలో కలిపి 606మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 467మంది పాఠశాల స్థాయి విద్యార్థులు..139మంది కళాశాల విద్యార్థులు ఉన్నారు. అయితే ప్రతీయేటా ఇంటర్, ఎస్ఎస్‌సీ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతను సాధిస్తున్న ఈ గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసించేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గురుకుల పాఠశాలల్లో వసతులు కరువయ్యాయి. అందుబాటులో ఉన్న వసతుల కంటే రెట్టింపు సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండే డార్మెటరీ హాళ్లు..

విద్యార్థులు సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మిటరీ హాళ్లు లేవు. గురుకుల విద్యాలయం మొత్తానికి గాను రెండు డార్మెటరీ హాళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో తరగతి గదిలోనే విద్యార్థులు నిద్రించాల్సిన పరిస్థితి ఏర్పడింది 6వ, 7వ, 8వ తరగతులకు తరగతి గదులనే డార్మిటరీ హాళ్లగా ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు ఉదయం తమ ట్రంక్‌పెట్టెలు, బ్యాగులను తరగతి గోడలవెంట సర్ది పెట్టుకుంటున్నారు. బెంచీలు లేకపోవడంతో నేలమీద కూర్చొని పాఠాలు వింటున్నారు. ఒక్కో గదిలో 35 నుంచి 40మంది విద్యార్థులు పడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అటాచ్ వాష్‌రూంలు లేకపోవడంతో రాత్రిపూట అత్యవసరమైతే దూరంలో గల బాత్‌రూమ్‌లకు వెళ్లాల్సి వస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు.

దగ్గర దగ్గరగా మంచాలు..

9,10 తరగతి విద్యార్థులు ఉండే డార్మిటరీలలో మంచాలు దగ్గర దగ్గరగా ఉన్నాయి. ఒకే డార్మిటరీలు 80 కాట్‌లు(160 బెడ్లు) ఉండడంతో కాలుతీసి కాలు పెట్టలేని విధంగా ఉన్నాయి. సరైన వెంటిలేషన్ లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కూడా నేలపైనే పడుకోవాలసి వస్తుంది.

ఒకే డైనింగ్‌హాల్

పాఠశాలలో 606మంది విద్యార్థులకు ఒకే డైనింగ్ హాల్ ఉండడం వల్ల బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ సమయాల్లో అరగంటకు ఒక బ్యాచ్ చొప్పున భోజనం చేయాల్సి వస్తుంది. ఓవర్‌హెడ్ ట్యాంక్ లేకపోవడం మూలంగా తరచుగా మంచినీటి సమస్య ఉత్పన్నం అవుతుంది. పాఠశాల అవరణలో వీధిదీపాలు, ఇంటర్నల్‌రోడ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. స్టాఫ్ క్వార్టర్లు లేకపోవడం వల్ల అధ్యాపకులు బయటి నుండి రావాల్సి వస్తుంది. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అనుగుణంగా అదనపు తరగతి గదులు, డార్మిటరీలు, అదనపు డైనింగ్‌హాళ్లు నిర్మించాలని, డ్యుయల్ డెస్క్ బెంచీలు, బెడ్‌లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, వారి తల్లితండ్రులు కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



తరగతి గది, డార్మిటరీ హాలు ఒకటే. పగలు తరగతులను నిర్వహిస్తారు. రాత్రిపూట అక్కడే పడుకుంటాము. గది ఇరుకుగా ఉండడం వల్ల చాలా అసౌకర్యంగా ఉంది. ఇరవైనాలుగు గంటలు ఒకే గదిలో ఉండడం వల్ల మానసికంగా ఒత్తిడికి గురి అవుతున్నాం. వెంటిలేషన్ సరిపోదు. డార్మిటరీ హాళ్లను నిర్మించి మా ఇబ్బందులను తొలగించాలి.

–రిక్షిత, 8వ తరగతి విద్యార్థి

వసతులను మెరుగు పరచాలి



పాఠశాలలో విద్యాబోధన, క్రమశిక్షణ మంచిగా ఉంది. ప్రతీయేటా మంచి ఫలితాలు వస్తున్నాయి. మెరుగైన వసతులు ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువులో ఆటల్లో రాణించగలరు. ఆడపిల్లల ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ పెద్దలు గురుకులంలో వసతులను మెరుగు పరచాలి.

– పల్లవి, ఇంటర్‌విద్యార్థిని, తల్లి

ఇబ్బంది కలగకుండా చూస్తాం



విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అధ్యాపకులు విద్యార్థులకు అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తున్నారు. మెరుగైన విద్యాబోధన జరుగుతుంది. పాఠశాలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియ జేస్తున్నాం . ప్రస్తుతం ఒక డార్మిటరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

– ఎస్.రాజా ప్రిన్సిపాల్, గురుకుల పాఠశాల

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలానికి పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు బత్తిని ఉప్పలయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, గుండెగాని అయిలయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మోత్కూరు : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, కార్యదర్శి లావూడియా రాజు అన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమర భేరి సైకిల్ యాత్ర ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు బుర్రు అనిల్ మాట్లాడారు. మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యే విధంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, శ్రీనివాస్, నరేందర్, సాయి, వినయ్, రాకేష్, ఆకాష్, మహేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమర భేరి సైకిల్ యాత్ర ఆదివారం గుండాలకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు, అనిల్, నాగరాజు, శ్రీనివాస్, సాయి, నరేందర్, వినయ్, రాకేష్, ఆకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో చిదరకంటి మైసయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సిద్దిరాములు ఆధ్వర్యంలో ఆర్కే ఆస్పత్రి, చావా ఫౌండేషన్ సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ ఆర్కే ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనరసింహ రెడ్డి, బొక్క కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నం పాండు, జమ్ముల రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006–07 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పదిహేడు సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో కలిసి కోలాటం ఆడారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొడ్డు వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప పౌరులుగా ఎదగడమే గురువులకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.క్రిష్టయ్య, ఎ.వెంకటేశ్వర్లు, రమేష్, జి.వెంకటరమణ, కె.శశిధర్‌రెడ్డి, టి.స్వామి, కె.క్రిష్టారెడ్డి, ఆరీఫ్, ఫసియొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి



రాజాపేట : బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆదివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి, గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, సాబన్ కార్, వెంకటేష్, సత్యనారాయణ గౌడ్, వెంకటాచారి, నరేష్, నారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో ఆదివారం బీపీ మండల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, నాయకులు చిమ్మి సత్యనారాయణ, బాల్ద శ్రీకాంత్, బత్తిని యాదయ్య గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ సత్రాలను పరిరక్షించాలని వినతి



ఈఓ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఆధీనంలో ఉన్న సత్రాలను పరిరక్షించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ ఈఓ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలయంలో శ్రీకృష్ణాష్టమిని వైభవంగా నిర్వహించాలని కోరారు. కొండపైన విష్ణు పుష్కరిణి విస్తీర్ణం పెంచాలన్నారు. డార్మింటరీ హాల్‌లో సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని, బాలాలయం ఉన్న ప్రదేశంలో కల్యాణ మండప నిర్మాణం చేయాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి గజం సంతోష్, నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

పాలక మండలి నియామకం



నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల షాదీఖానాకు పాలక మండలిని నియమిస్తూ ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. షాదీఖానా చైర్మన్ ఎండీ ఎజాజ్, సభ్యులుగా ఎండీ బషీర్, హఫీజుద్దీన్, ఎండీ అబ్దుల్ మజీద్, అజాహారుద్దీన్, ఎండీ అహ్మద్, కమిటీ కన్వీనర్‌గా తహసీల్దార్ అంజిరెడ్డిని నియమించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్‌కుమార్, వెంకటేశం, మజీద్ బాబా,అవేస్‌చిస్తీ, మజాహర్, సలావుద్దీన్, షరీఫ్, లయిక్‌అహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఇస్కాన్ సెంటర్ భువనగిరి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి స్వరూప సిద్ధిదాస్, బాదం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి నెమలి

భువనగిరి క్రైం : పట్టణంలోని సంతోష్‌నగర్‌లో పద్మజ ఆస్పత్రి ఎదుట ఉన్న అడ్వకేట్ వెంకటేశం ఇంటి వద్ద గల చెట్ల పొదల్లో నెమలి ఇరుక్కుపోయింది. గమనించిన స్థానికులు 100కు డయల్ చేయగా పోలీసులు స్పందించి ఫారెస్ట్ డిపార్మెంట్‌కు ఫోన్ ద్వారా తెలియజేశారు. స్థానకులు నెమలిని పట్టుకుని ఫారెస్ట్ డిపార్మెంట్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఆర్.ఉదయ్ కుమార్, బి.రమేష్, పి.విశ్వరుపచారి, ఎస్.అనిల్ కుమార్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ డీఆర్‌ఓ శ్రీనివాస్, నర్సరీ సత్యనారాయణ, సన్నీ పాల్గొన్నారు.

ఊరూరా భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



మోత్కూరులో బోనాలు ఎత్తుకుని వెళ్తున్న మహిళలు

భువనగిరి రూరల్: మండలంలోని హన్మాపురం, తుక్కాపురం, గౌస్ నగర్, వడాయి గూడెం గ్రామాల్లో బోనాల పండుగ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాల ఎత్తుకుని వెళ్ల అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వడాయి గూడెం గ్రామంలో కాటమయ్య బోనాలు నిర్వహించగా గౌడ కులస్తులు మొకు, ముస్తాదులకు పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏనుగు సంజీవరెడ్డి, దయ్యాల నరసింహ, ఎర్రబోయిన రమేష్ యాదవ్, పుట్ట వీరేశ్, జనగాం పండు, గుండు మనీష్ గౌడ్, కళ్లెం కృష్ణ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో శ్రీ మద్దెలమ్మదేవి బోనాల పండుగను పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. ఉదయం మహిళలు బోనాలను ఎత్తుకుని వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం పోతురాజుల విన్యాసాలు, డప్పువాయిద్యాలతో, విద్యుత్ వెలుగుల మధ్య పొట్టేళ్లను కట్టిన ఫలహార బండి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, మద్దెలమ్మ దేవి దేవాలయకమిటీ చైర్మన్ సూరెపల్లి రాము, కడవేరు రమేష్, చింతకింది దామోదర్, సీత రాజేంద్రప్రసాద్, తడక వెంకటేశం, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, భోగ భానుమతివిష్ణు, నాయకులు భారత లవకుమార్, కర్నాటి ధనుంజయ్య, ఎన్నం శివకుమార్, మార్కండేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, సూరెపల్లి రమేష్, గుండు శ్రీరాములు. తడక గౌరీశంకర్, బిట్ల గణేశ్, తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షుడు ఆడెపు అరవింద్, గణేశ్, నరేశ్, సీత రాజేందప్రసాద్, గంజి నరేందర్, అంబటి సాయినాథ్, సీత సంజయ్, పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి, కొండాపురం గ్రామాల్లో ఆదివారం బోనాల వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పుచప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.

రామన్నపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల వేడుకలను కనులపండువగా జరుపుకున్నారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీసర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఆకవరపు మధుబాబు, నకిరేకంటి మొగులయ్య, నాయకులు జినుకల ప్రభాకర్, ఊట్కూరి శోభానర్సింహ, సాల్వేరు అశోక్, జెల్ల వెంకటేశం, ఎడ్ల నరేందర్‌రెడ్డి, మడూరి నర్సింహారావు, బెక్కం నిఖిల్, గోదాసు సుగ్రీవులు, వనం భిక్షం, సుధాకర్, ఉపేందర్, కందుల హన్మంత్, రమేష్, పోచబోయిన నర్సింహ, బాలగోని మల్లయ్య, భూపతి నర్సింహ, వెంకటయ్య, యాదయ్య, భగవంతం, ప్రసాద్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని వెళ్లి కొండాలమ్మ అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

రాజాపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డప్పువాయిద్యాలు శివసత్తుల పూనకాలతో మహిళలు సామూహికంగా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవార్ల సమర్పించారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవతలకు డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు.



రామన్నపేటలో బోనాలను తీసుకు వెళ్తున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : బోనాల వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు



బోనం ఎత్తుకుని వస్తున్న యువతి

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి వలిగొండలో జరిగిన బోనాల వేడుకలో పాల్గొని పూజలు చేశారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంతో పాటు మైసిరెడ్డిపల్లి, తూంకుంట, తిమ్మాపూర్ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి, సుద్దాల, బ్రాహ్మణపల్లి, మాసాన్‌పల్లి, అనంతారం, సీతారాంపురం, వెల్మజాల గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవతల ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు చేశారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు చాకంపల్లి, మాటూర్ తదితర గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్లతో బోనాలను గ్రామదేవతలకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : మాసాయిపేటలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



రాజాపేటలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



గుండాల : మాసాన్‌పల్లిలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



బొమ్మలరామారం : తిమ్మాపూర్‌లో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



వలిగొండ : నాగారంలో బోనం ఎత్తుకుని వస్తున్న మహిళలు



మోటకొండూర్ : బోనాలు ఎత్తుకుని వస్తున్న కురుమ కులస్తులు